# నేటి నుంచి ఐసెట్ తుది విడత కౌన్సెలింగ్

**హైదరాబాద్, ఆంధ్రప్రభ:**రాష్ట్రంలోని ఎంబీఏ, ఎంసీఏ కోర్సుల్లో ప్రవేశాల కోసం నిర్వహించిన ఐసెట్-2026 అడ్మిషన్ల ప్రక్రియ చివరి దశకు చేరుకుంది. తుది విడత కౌన్సె లింగ్‌కు సంబంధించిన షెడ్యూల్‌ను సాంకే తిక విద్యాశాఖ కమిషనర్, ఐసెట్ కన్వీనర్ శ్రీదేవసేన ఆదివారం విడుదల చేసిన ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈనెల 17న అభ్యర్థులు ప్రాసెసిం గ్ ఫీజు చెల్లించి, ధ్రువపత్రాల పరిశీలన కోసం స్లాట్ బుక్ చేసు కోవాల్సి ఉంటుంది. అనంతరం 18న అభ్యర్థుల సర్టిఫికెట్ల వెరిఫికేషన్ ప్రక్రియ జరుగుతుంది. ధ్రువపత్రాల పరిశీలన పూర్త యిన అభ్యర్థులు ఈనెల 18 నుండి 19వ తేదీ వరకు తమకు నచ్చిన కళాశాలలను వెబ్ ఆప్షన్ల ద్వారా ఎంచుకోవచ్చని వెల్లడించారు. మొదటి విడతలో సీటు రాని వారు, మెరుగైన కళాశాల లో ప్రవేశం కోరుకునే విద్యార్థులు ఈ తుది విడత కౌన్సెలింగ్‌ను సద్వినియోగం చేసు కోవాలని అధికారులు సూచించారు. మరిన్ని వివరాల కోసం అధికారిక వెబ్‌సైట్‌ను సందర్శించాల్సిందిగా కోరారు.

# నేటి నుంచి ఐసెట్ చివరి విడత కౌన్సెలింగ్ ప్రారంభం

ఈనాడు, హైదరాబాద్: టీజీఐసెట్ 2026 చివరి విడత కౌన్సెలింగ్ సోమవారం నుంచి ప్రారంభం కానున్నట్లు ఐసెట్ ప్రవేశాల కన్వీనర్ శ్రీదేవసేన ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రాసెసింగ్ రుసుము నేడు చెల్లించాలని, సర్టిఫి కెట్ వెరిఫికేషన్ ఆగస్టు 18న.. ఆప్షన్లను 18, 19వ తేదీల్లో పెట్టుకోవాలని, సీటు కేటాయింపు 22వ తేదీ లోపు పూర్తవుతుందని వెల్లడించారు.